
Follow :

https://www.udayageethika.com

# ఉదయ గీతిక

UDAYA GEETHIKA సమగ్ర జాతీయ తెలుగు దినపత్రిక

ఆదివారం 07 డిసెంబర్, 2025 వెల : 2/- సంపుటి : 01 సంచిక : 02 పేజీలు : 4



గతంలో ఎవరినైనా దగ్గరకు..

2

# రానిచ్చావా కెసిఆర్?

- ఇప్పుడేమో సర్పంచ్‌లను, వార్డు మెంబర్లపై ప్రేమ
- పదేళ్లు దోచుకున్నది చాలదా..మళ్లీ దోచుకుందామనా
- బిఆర్ఎస్‌కు కెటిఆర్ అతి పెద్ద శత్రువు
- దేవరకొండ సభలో కెసిఆర్‌పై రేవంత్ విమర్శలు

**నల్లగొండ,డిసెంబరు6 (ఉదయ గీతిక):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ కు మీ కొడుకు కేటీఆరే గుదిబండ అని.. కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ను బొందపెడుతూనే ఉంటారని కెసిఆర్‌ను ఉద్దేశించి సిఎం అన్నారు. దేవరకొండ బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్.. ఇద్దరు సర్పంచులను, వార్డు మెంబర్లను కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారని.. గతంలో కేసీఆర్ ఎవరితోనైనా మాట్లాడేవారా అని ప్రశ్నించారు. మళ్లీ మనదే రాజ్యం అంటున్నారని, ఇప్పటిదాకా దోచుకున్నది చాలలేదా కెసిఆర్ అని విమర్శించారు. పదేళ్లలో గడీలు కట్టుకుని ప్రజలకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు కూడా అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్.. ఇపుడు సర్పంచ్ లను,వార్డు మెంబర్లను పిలిచి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఒకప్పుడు కేసీఆర్ ఎంతో ఘనంగా బతికారని.. వాళ్ల ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్ మెంట్ ఇచ్చేవాడు కాదన్నారు...మంత్రులను గేట్ దగ్గరి నుంచే పంపించేవారని చెప్పారు. తాము అధికారం చేపట్టాక నిలువ నీడలేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని..ఇందిరమ్మ ఇండ్ల కోసం



# రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

### కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా ఉస్మానియా

### ధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

### 10న ఓయూను సందర్శించనున్న సిఎం

**హైదరాబాద్,డిసెంబర్6(ఉదయ గీతిక):**
చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను సంరక్షించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఓయూ అభివృద్ధికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ నెల10న తాను ఓయూను సందర్శిస్తానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.




2

# సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ!

కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!

సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి

### హిల్ట్ పాలసీపై స్టేకు

# నిరాకరణ

### హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

**హైదరాబాద్,డిసెంబర్6(ఉదయ గీతిక):**
హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.




2



# గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

### విషప్రచారం చేతుస్తున్న బిజెపి

### మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు6 (ఉదయ గీతిక):**
మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని

2

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం

రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు



2

# రెండేళ్లుగా మామీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

సిఎం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2

## గతంలో ఎవిరనైనా దగ్గరకు రానిచ్చావా కెసిఆర్?

( మొదటి పేజి తరువాయి )

22500 కోట్ల ఖర్చుచేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ పదెకరాల్లో 150 కోటల గడీ కట్టుకున్నారు కానీ..పేదవాడికి ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదని చెప్పారు. 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పేదల ఇంట్లో వెలుగులు నిండాయన్నారు. పేదవాళ్ల పట్ల కేసీఆర్‌కు అభిమానం లేదన్నారు. మంచిరోజులొస్తాయంటున్నారని.. తెలంగాణను పీక్కతిన్న మీ ఆకలి తీరలేదా?. 8లక్షల కోట్ల అప్పులు చేసిన ఆకలి తీరలేదా అని కెసిఆర్‌ను ప్రశ్నించారు. ఆనాడు చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ప్రజాపాలనలో అడిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో అత్యధిక రేషన్ కార్డులు దేవరకొండలోనే ఉన్నాయని తెలిపారు., కొత్త రేషన్ కార్డులతో పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా చేశామన్నారు. 3కోట్ల తెలంగాణ ప్రజలు సన్నబియ్యం తింటున్నారని చెప్పారు. పేదల ఆకలి తీరినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు.

## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

### హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

**హైదరాబాద్,డిసెంబర్6(ఉదయ గీతిక):**
హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను “గ్రీన్ సిటీ”గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

## ఆదిలాబాద్ జిల్లాల కౌటాలలో పులి అడుగులు

### గుర్తించి అటవీ అధికారులకు సమాచారం

**ఆదిలాబాద్,డిసెంబరు6 (ఉదయ గీతిక):**
తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దులోని వార్ధా నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించారు. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ధరూర్ గ్రామ సమీపంలోని వార్ధ నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించి మహారాష్ట్ర అటవీ అధికారులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. అడుగులు వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో స్పందించి కౌటాల సెక్షన్ అటవీ అధికారులు తులసీరాం, శ్రీదేవిలు వార్ధా నది పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ వైపు పులి అడుగులు లేనప్పటికీ ప్రజలను అప్రమత్తం చేశారు. తాటిపల్లి గ్రామంలో చాటింపు వేయించారు.రైతుల చేన్లలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పులి అనవాళ్లు కనిపించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

## అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

### శోకసంద్రంలో కటుఉంబ సభ్యులు

**హైదరాబాద్,డిసెంబరు6 (ఉదయ గీతిక)**
అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ రెడ్డి టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శైలజ బచ్చన్నపేట మండలంలో ఎస్జీటీగా పని చేశారు. జయాకర్ కుటుంబం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సెటిల్ అయింది.
జోడిమెట్లలో నివాసం ఉంటోంది. జయాకర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు సహజారెడ్డి 2021లో ఎంఎస్ చదవటం కోసం అమెరికాకు వెళ్లింది. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉంటున్నారు. 13 మందిలో ఉడుముల సహజా రెడ్డి కూడా ఉంది. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న సహజారెడ్డి అక్కడికక్కడే చనిపోయింది. అధికారులు ఆమె మరణ వార్తను జోడిమెట్ల వెంకటాపూర్ రోడ్డులోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్న ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు. సహజారెడ్డి మరణ వార్త తెలిసి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. అమెరికాలోని భారత ఎంబసీ సహజారెడ్డి మరణంపై దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేసింది. వారితో సంప్రదింపులు జరుపుతోంది. అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

### ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా

### కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం

### రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు




**హైదరాబాద్,డిసెంబరు6 (ఉదయ గీతిక):**
ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# రెండేళ్లుగా మామీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?



### అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్

### సిఎం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,డిసెంబరు6 (ఉదయ గీతిక):**
రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమీషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

## గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

### విషప్రచారం చేసతున్న బిజెపి

### మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు6 (ఉదయ గీతిక):**
మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విషప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ కాకుండా ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల్లోకి బ్యాంక్ సేవలు తీసుకువచ్చిందే
ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసిందన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర.. దీనిని ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే నెహ్రూ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. 'లౌకిక వాదాన్ని నెహ్రూ విశ్వసించేవారని.. వారి త్యాగాలను మరిపించడానికి బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత ప్రధానిగా దేశంలో నెహ్రూ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అప్పుడు ప్రజలు ఏక తీర్మానంతో నెహ్రూను ప్రధానిగా ఉండాలని చెప్పారు. ఇప్పుడు రెండు పర్యాయాలు ఓటింగ్ మిషన్‌లు తమంతట తాము ఓటు వేసుకున్నాయి. అందుకే బీజేపీ అధికారంలోకి వస్తోంది. స్వాతంత్యం÷-ర వచ్చిన రోజుల్లో నెహ్రూ హయాంలో ఆకలి చావులు లేకుండా చేశారు. తాగు, సాగు నీరు ప్రజలకు అందించడం కోసం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులను నెహ్రూ నిర్మించారు' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



# సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ!

### కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!

### సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి




**హైదరాబాద్,డిసెంబర్6(ఉదయ గీతిక):**
వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఇక విపక్షాలు అయితే ప్రభుత్వ అసమర్థత వల్లే కేంద్రం రాష్ట్రానికి సరిపడా యూరియాను సరఫరా చేయలేదని దుమ్మెత్తిపోశాయి. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈ సారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈ-పాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల.. అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం.. ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చని భావిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల మెట్రిక్ టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.

# విద్యార్థిని కొట్టిన మాస్టర్ ఈకె పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- బి.వీరభద్రం, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు

కొత్తగూడెం, (ఉదయ గీతిక)-డిసెంబర్ 6:

కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని మాస్టర్ ఇకె పాఠశాలలో జయసూర్య అనే 6 తరగతి చదివే విద్యార్థి పాఠశాలలో వేదాలు నేర్పే క్రమంలో విద్యార్థి సక్రమంగా వేదం చదవలేదని ప్రిన్సిపల్ చితకబాదారు. విద్యార్థి వంటిపై, చెవిపై తీవ్ర గాయాలయ్యా యి. విద్యార్థి తల్లిదండ్రులు పిడిఎస్ యూ జిల్లా నాయకత్వాన్ని ఆశ్రయించగా వెంటనే డిఇఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. డీఈఓ విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. మాస్టర్ ఈకే పాఠశాలలో వేదాలు, శ్లోకాలు పేరుతో విద్యార్థు లను మతతత్వ రొంపిలోకి దింపి చిన్న వయసులోనే తమ మెదడులను భ్రష్టు పట్టిస్తున్నారు. మాటలు సరిగ్గా రాని విద్యార్థి పై తనకు కాస్త నత్తి ఉందని చెప్పినప్పటికీ వేదాలు సక్రమంగా చదవలేదని ప్రిన్సిపల్ తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. తల్లిదండ్రులు ఎందుకు కొట్టారని నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెబుతూ, బెదిరింపులకు దిగారు. ఈ ఘటన పట్ల జిల్లా విద్యాశాఖ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి, లేనియెడల పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.

# అమెరికాలో అగ్నిప్రమాదం.. తెలంగాణ విద్యార్థిని మృతి

ఘట్‌కేసర్ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 6:

అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో అగ్నిప్రమాదం సంభవించి తెలంగాణకు చెందిన ఉడుముల సహజారెడ్డి(24) అనే విద్యార్థిని ప్రాణాలు కోల్పోయారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా చౌదరిగూడలోని శ్రీనివాసనగర్‌లో నివాసముండే ఉడుముల జయాకర్‌రెడ్డి, మరియా శైలజ దంపతుల కుమార్తె అయిన సహజారెడ్డి.. ఎంఎస్ అభ్యసించేందుకు నాలుగేళ్ల క్రితం అలబామా ప్రాంతంలోని బర్మింగ్‌హామ్‌కు వెళ్లారు. అక్కడ పార్ట్ టైమ్ జాబ్ చేస్తూ చదువుకుంటున్నారు. మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. కాగా, భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి సహజారెడ్డి నిద్రలో ఉన్న సమయంలో వీరి అపార్టుమెంట్ పక్కనున్న భవనంలో మంటలు చెలరేగాయి. ఆపై మంటలు వీరి అపార్టుమెంట్‌కూ వ్యాపించాయి. అపార్టుమెంట్‌లో మొత్తం 13 మంది ఉండగా.. మంటలను గమనించిన 10 మంది తప్పించుకున్నారు. నిద్రలో ఉన్న సహజ సహా ముగ్గురు మంటలను గుర్తించకపోవడంతో అందులో చిక్కుకున్నారు. మంటలకు తోడు పొగ వ్యాపించడంతో తప్పించుకునే పరిస్థితి లేకుండాపోయింది. అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి.. సహజను బయటకు తీసుకొచ్చి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు.

# కార్బన్ క్రెడిట్ వ్యాపారానికి స్వాగతం

- విజన్ డాక్యుమెంట్‌లో ప్రభుత్వం ఫ్రేమ్ వర్క్

హైదరాబాద్, (ఉదయగీతిక)-డిసెంబరు 6:

ప్రపంచ దేశాలతో పోటీ పడతామని చెబుతున్న రాష్ట్రప్రభుత్వం.. భవిష్యత్తులో తెలంగాణ ఏ స్థాయిలో ఉండాలనే దానిపై రూపొందించిన విజన్ డాక్యుమెంట్–2047లో దేశం కూడా ఆలోచన చేయని అనేక అంశాలను పొందుపరిచింది. అందులో కార్బన్ క్రెడిట్ వ్యాపారాన్ని ప్రోత్సహించే దిశగా విధాన రూపకల్పన చేసింది. కార్బన్ క్రెడిట్లు, ఉద్గారాల వ్యాపారం (ఎమిషన్స్ ట్రేడింగ్) కోసం ప్రత్యేక ప్రణాళికను ప్రకటించింది. దాని ప్రకారం రాష్ట్రంలో స్టేట్ కార్బన్ మార్కెట్ ఫ్రేమ్ వర్క్‌ను అమలు చేయనుంది. తద్వారా తక్కువ కార్బన్ పెట్టుబడులను ప్రోత్సహించడం, కార్బన్ ఫైనాన్స్‌కు అవకాశాలు సృష్టించడంపై దృష్టి సారించింది. ఇంధనం, వ్యవసాయం, పరిశ్రమ, వ్యర్థాల



నిర్వహణ విభాగాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ కోసం డిజిటల్ తెలంగాణ కార్బన్ రిజిస్ట్రీ(టీసీఆర్)ని నెలకొల్పనున్నట్లు తెలిపింది. ఈ రిజిస్ట్రీ వ్యవస్థ భారత దేశంలోని కార్బన్ క్యాప్చర్, ట్రాన్స్‌పోర్ట్ అండ్ స్టోరేజ్ (సీసీటీఎస్) విధానంతో, అంతర్జాతీయ కార్బన్ మార్కెట్లతో అనుసంధానమై పనిచేస్తుంది. రాష్ట్ర నెట్ జీరో కమిషన్ ఆధ్వర్యంలో కార్బన్ ప్రాజెక్టు ఫెసిలిటేషన్ ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రం ద్వారా ప్రాజెక్టుల ధ్రువీకరణ, నిర్వహణ, తనిఖీలు నిర్వహిస్తూ వాటి సామర్థ్యాలు పెంచేందుకు దోహదపడతారు. అంతేకాకుండా కార్బన్ ఆధారిత ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు, దీన్ని ఆదాయ వనరుగా మార్చుకునేవారి కోసం ప్రత్యేకంగా ప్రభుత్వమే స్టేట్ కార్బన్ క్రెడిట్ ఫండ్‌ను ఏర్పాటు చేసే ప్రణాళికలను ప్రతిపాదించింది. ముందుకొచ్చే ప్రాజెక్టులకు సీడ్ ఫండ్ కింద ప్రారంభ పెట్టుబడులను అందించనుంది. ఈ నిర్ణయం వల్ల కార్బన్ క్రెడిట్ వ్యాపారం రంగంలో తెలంగాణ ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గుర్తింపును పొందే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# 500 ఎకరాల్లో సమ్మిట్

- 2వేల మంది కూర్చునేలా ప్రారంభ వేదిక
- ప్యానల్ చర్చల కోసం 6 సెషన్ హాళ్లు
- సీఎం, ప్రముఖుల కోసం ఎంఐపీ హాల్
- వివిధ పథకాల ప్రదర్శనకు వీడియో టన్నెల్
- 10 వేల మంది పోలీసులతో భద్రత
- అడుగడుగునా సీసీతో నిఘా

హైదరాబాద్, (ఉదయ గీతిక)-డిసెంబరు 6 :

భారత్ ఫ్యూచర్ సిటీలో పండగ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా డిజిటల్ స్క్రీన్‌లు, అందమైన లాన్‌లు, రకరకాల పూలమొక్కలతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఫ్యూచర్ సిటీలో భారీ ఏర్పాట్లు చేస్తోంది. వంద ఎకరాల్లో సదస్సు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాలుగు చోట్ల పార్కింగ్ స్లాట్లను కూడా కలుపుకొంటే మొత్తం 500 ఎకరాల భూమిని సమ్మిట్ కోసం వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 8న మధ్యాహ్నం వరకల్లా ఏర్పాట్లన్నీ పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. దానికంటే ముందుగా 7న ఏర్పాట్లను పరిశీలించడానికి డ్రై రన్‌ను నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి 2వేల మందికి పైగా ప్రముఖులు, ప్రతినిధులు, దేశాల రాయబారులు, పారిశ్రామికవేత్తలు, కంపెనీల చైర్మన్లు, ఎండీలు, సీఈవోలు, మంత్రులు, అధికారులు, వివిధ రంగాల నిపుణులు హాజరవుతున్నందున.. ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రారంభ వేదికపై 2వేల మందికి పైగా ప్రతినిధులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు చేశారు. సీఎం, మంత్రులు, విదేశీ ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు వంటి వీఐపీలకు డిన్నర్ కోసం, సేదదీరేందుకు మోస్ట్ ఇంపార్టెంట్ పర్సన్స్(ఎంఐపీ)' హాల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

### వీడియో టన్నెల్... వీడియో టవర్లు..

ప్రధాన వేదిక వద్ద వీడియో టన్నెల్ ఏర్పాటు చేశారు. టన్నెల్‌లోకి ప్రవేశిస్తుండగా.. ఇరు వైపులా భారీ స్క్రీన్లు కనిపిస్తాయి. వీటిపై ప్రభుత్వ, ప్రైవేటు ప్రాజెక్టులు, స్కీములు, ఇతర కార్యక్రమాలు ప్రదర్శితమవుతాయి. దీని పక్కనే వీడియో టవర్లను ఏర్పాటు చేశారు. వీటిపై ఉన్న స్క్రీన్లపై కూడా ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రాజెక్టుల వివరాలను ప్రదర్శిస్తారు. భారీ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తారు. 22 ప్రభుత్వ శాఖల స్టాళ్లు, ప్రైవేటు సంస్థల స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. 9న సదస్సు ముగిసిన తర్వాత.. 10 నుంచి 13వ తేదీ వరకు సాధారణ ప్రజలు ఎగ్జిబిషన్‌ను వీక్షించడానికి అనుమతిస్తారు. ప్రధాన వేదిక వెనుక 'గాలాడిన్'ను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడే ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సంగీత కచేరితోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కూడా కల్పిస్తున్నారు.

### మూడంచెల భద్రతా వలయం

సమ్మిట్‌కు హాజరవుతున్న ప్రతినిధుల భద్రత పట్ల పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. సమ్మిట్ జరగనున్న ప్రదేశంలో మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 44 దేశాల నుంచి వస్తున్న విదేశీ ప్రతినిధులు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న ప్రతినిధులు బస చేస్తున్న హోటళ్లు, అతిథిగృహాల వద్ద సాయుధ పోలీసు బలగాలను మోహరిస్తున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి ప్రతినిధులు బస చేసే ప్రదేశాలు, వారు ఫ్యూచర్ సిటికి వెళ్లే మార్గాల్లో డ్రెస్ రిహార్సల్ నిర్వహిస్తున్నారు. అతిథులు హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి వారు బస చేసిన ప్రదేశాలు, ఫ్యూచర్ సిటికి వెళ్లే రహదారుల్లో పూర్తిగా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు. కేవలం ఫ్యూచర్ సిటీలోనే వెయ్యికి పైగా కెమెరాలను కంట్రోల్ రూంతో అనుసంధానం చేశారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లకు చెందిన సీనియర్ పోలీసు అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించారు. భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనుక్షణం పర్యవేక్షించడానికి మాస్టర్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.

### సమ్మిట్‌లో 27 అంశాలపై చర్చ..

### ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి మొత్తం 27 అంశాలపై చర్చ జరుగుతుందని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కమిషనర్ కె.శశాంక తెలిపారు. సదస్సు జరిగే భారత్ ఫ్యూచర్ సిటీలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సదస్సు నిర్వహణ కోసం 20 రోజుల నుంచి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, రానున్న 22 ఏళ్లలో రాష్ట్రంలో ఏం సాధించనున్నామన్నదే సదస్సు ప్రధాన ఉద్దేశమని అన్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 500–600 మంది వీఐపీలు, 1500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, అతిథులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఆదివారం డ్రై రన్ నిర్వహిస్తామని తెలిపారు. మొత్తం నాలుగు వేదికలపై చర్చలు జరుగుతాయని, రాష్ట్రంలోని వివిధ శాఖలకు సంబంధించిన స్టాళ్ల ఎగ్జిబిషన్ ఉంటుందని చెప్పారు.

### భద్రత విధుల్లో 10 వేల మంది పోలీసులు..

దాదాపు 10 వేల మంది పోలీసులు సమ్మిట్‌కు సంబంధించిన భద్రతా విధుల్లో నిమగ్నమవుతారని, వీరికి అదనంగా మరో వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులు పనిచేస్తారని, ట్రాఫిక్ మార్షల్స్‌తో పాటు గ్రేహౌండ్స్, క్విక్ రెస్పాన్స్ టీం, తెలంగాణ ప్రత్యేక పోలీసు బలగాలు మూడవ భద్రతా వలయంలో ఉంటారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రెండో వలయంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, క్రైం బృందాలు, సాయుధ పోలీసులు ఉంటారని చెప్పారు. తొలి వలయంలో సాయుధ పోలీసులు అడుగడుగునా మోహరిస్తారని, సీసీ కెమెరాల నిఘా ఉంటుందని, సీనియర్ అధికారులంతా అక్కడే ఉంటారని పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశామని అనుక్షణం పర్యవేక్షణ కొనసాగుతుందని వివరించారు. సాధారణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ సిబ్బందిని, గమనిక బోర్డులను ఏర్పాటు చేశామని, పార్కింగ్‌కు విస్తృత ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆరంభ వేడుకలో ఆర్థిక, పారిశ్రామిక వేత్తల ప్రసంగం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలో ప్రముఖ ఆర్థిక, పారిశ్రామికవేత్తలు ప్రసంగించనున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ, వరల్డ్ ఎకనామిక్ సమ్మిట్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్ సీఈవో ఎరిక్ స్ట్రైడర్, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా... సమ్మిట్ ఆరంభ వేడుకలో ప్రసంగించనున్నారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

- గ్లోబల్ సమ్మిట్‌కు రండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మంత్రి పొన్నం ఆహ్వానం
- మధ్యప్రదేశ్ సీఎంకు మంత్రి తుమ్మల..
- హరియాణా, హిమాచల్ సీఎంలకు మంత్రి అడ్లూరి ఆహ్వానం

హైదరాబాద్, (ఉదయ గీతిక)-డిసెంబరు 6:



రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను శనివారం అందజేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కి కేంద్రమంత్రి బండి సంజయ్‌ని ఆహ్వానించినట్లు చెప్పారు. కాగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘన విజయం సాధించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు తనను ఆహ్వానించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అయితే గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న తేదీల్లో తనకు ముందుగానే నిర్ణయించిన జిల్లాల పర్యటనలు ఉండటం వల్ల కార్యక్రమానికి హాజరుకాలేకపోతున్నట్టు తెలిపారు. కాగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో పాల్గొనాల్సిందిగా కోరుతూ మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మధ్యప్రదేశ్ సీఎంను మంత్రి తుమ్మల శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడి అవకాశాలు, వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని మంత్రి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానాల పరంపరలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం హరియాణా, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటించారు. హరియాణా సీఎం నాయబ్‌సింగ్ సైనీని కలిసి సమ్మిట్‌కు రావాలని ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ద్వారా వేగవంతమైన అనుమతులు, ఐటీ, ఫార్మా రంగాల్లో రాష్ట్రం సాధించిన పురోగతిపై చర్చించినట్లు మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం పంజాబ్ ఆర్థిక శాఖ మంత్రి హర్‌పాల్ సింగ్‌ను కలిసి ఆహ్వానం అందించారు. అలాగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖును కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానించారు. శనివారం హిమాచల్‌ప్రదేశ్‌కు వెళ్లి సీఎం సుఖ్వీందర్‌సింగ్‌ను కలిశారు.



# టైర్2 నగరాల్లో విక్రయాల జోష్

- సెప్టెంబర్ త్రైమాసికంలో 4 శాతం పెరిగిన ఇళ్ల అమ్మకాలు
- ప్రాప్ ఈక్విటీ నివేదిక వెల్లడి

దేశంలోని టైర్2 నగరాల్లో ఇళ్ల విక్రయాలు పెరుగుతున్నాయ్. ఈ ఏడాది జులైసెప్టెంబర్ త్రైమాసికంలో దేశంలోని 15 ప్రధాన టైర్2 నగరాల్లో ఇళ్ల అమ్మకాలు 4% పెరిగి రూ.37,409 కోట్లకు చేరినట్లు డేటా విశ్లేషణ సంస్థ ప్రాప్‌ఈక్విటీ తాజా నివేదిక వెల్లడించింది. సంఖ్యాపరంగా 4 శాతం మేర తగ్గినా.. విలువపరంగా 4 శాతం మేర పెరిగిందని పేర్కొంది. ఈ త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు సంఖ్యాపరంగా 4% తగ్గి 39,201 యూనిట్లకు పరిమితమైనట్లు తెలిపింది. అలాగే కొత్త సరఫరా 10% క్షీణించి 28,721కు తగ్గినట్టు వెల్లడించింది. అహ్మదాబాద్, సూరత్, గాంధీ నగర్, వడోదర, జైపూర్, నాసిక్, నాగ్‌పూర్, మొహాలి, భువనేశ్వర్, లక్నో, భూపాల్, కొయంబత్తూర్, గోవా త్రివేండ్రం, కొచ్చి... ఈ 15 నగరాల్లో అతిపెద్ద రియల్ ఎస్టేట్ మార్కెట్ అహ్మదాబాద్‌లో వార్షిక ప్రాతిపదికన ఇళ్ల అమ్మకాలు 6% తగ్గి 13,021 యూనిట్లకు పరిమితమయ్యాయి. సూరత్‌లో విక్రయాలు 8% క్షీణించి 4,936 యూనిట్లకు తగ్గాయి. కొత్త ప్రాజెక్టుల ఆవిష్కరణ, అమ్మకాల్లో 60% గుజరాత్‌లోని ప్రధాన నగరాలైన అహ్మదాబాద్, సూరత్, గాంధీ నగర్, వడోదరల్లో నమోదయ్యాయి. భారత ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రధాన శక్తి కేంద్రాలుగా టైర్2 నగరాలు ఎదుగుతున్నాయని ప్రాప్‌ఈక్విటీ ఫౌండర్, సీఈఓ సమీర్ జసుజా తెలిపారు. ఉద్యోగ అవకాశాల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతాల మధ్య మెరుగుతున్న అనుసంధానం(కనెక్టివిటీ) అంశాలు రియల్ ఎస్టేట్ విభాగాల్లో డిమాండ్‌ను పెంచుతున్నాయని పేర్కొన్నారు.

# జీహెచ్‌ఎంసీలో 306 డివిజన్లు?

**ఔటర్ రింగ్ రోడ్డు వరకు గ్రేటర్ గా మారిన జీహెచ్‌ఎంసీ పూర్తిగా తన స్వరూపాన్ని మార్చుకోనుంది. కౌన్సిల్ పరిధిలో ప్రస్తుతం ఉన్న వార్డుల సంఖ్య డబుల్ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడు కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కౌన్సిల్ మినిట్స్ బుక్స్.. అకౌంట్స్ ఇతర ముఖ్యమైన పత్రాలను పూర్తి స్థాయిలో జీహెచ్‌ఎంసీ అధికారులు సాధీనంలోకి తీసుకున్నారు. అన్ని అనుకున్నట్టు జరిగుతే రెండు మూడు రోజుల్లో గ్రేటర్ పరిధిలోని వార్డుల విభజన నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది.**




తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పేరుతో ఔటర్ రింగ్ రోడ్డు వరకు డెవలప్ చేయాలని డిసైడ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతం అంతా జీహెచ్‌ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చింది. ఓఆర్ఆర్ పరిధిలో ఉండే 51 గ్రామ పంచాయతీలను గతంలోనే ఆయా మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో విలీనం చేసింది. ఇప్పుడు ఏడు కార్పొరేషన్లు 20 మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తూ డిసైడ్ చేసింది. దాంతో ఆ ప్రాంతం పాలన పగ్గాలను జీహెచ్‌ఎంసీ తీసుకుంది. ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేయడంతో ఆయా ప్రాంతాల్లోని కార్యాలయాలను జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్లు పూర్తి స్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో కౌన్సిల్ మరియు కార్పొరేషన్ మినిట్స్ బుక్స్... బ్యాంకు ఖాతా వివరాలు అందుకు సంబంధించిన చెక్ బుక్స్... స్వాధీనం చేసుకొని ఆ ఖాతాలను క్లోజ్ చేశారు. ఇకపై జరిగే ప్రతి ఆర్థిక లావాదేవీ జీహెచ్‌ఎంసీ కమిషనర్ పేరు మీద జరిగేలా ఆదేశాల్ని జారీ చేశారు తన ఆధీనంలోకి వచ్చిన జీహెచ్‌ఎంసీ పూర్తి స్థాయిలో పునర్వ్యవస్థీకరించేందుకు బల్దియ అధికారులు సిద్ధమవుతున్నారు. జీహెచ్‌ఎంసీలో ప్రస్తుతం 150 కార్పొరేటర్ వార్డులు.. 30 సర్కిళ్లు ఆరు జోన్లు ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2170కి చదరపు కిలోమీటర్ల మేర విస్తరించడంతో వార్డుల పునర్విభజనపై అధికారులు ఫోకస్ పెట్టారు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న వార్డులను 300 నుంచి 306 వరకు పెంచేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ పరిధిలో కోటీ 30 లక్షల మంది వరకు జనాభా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. 2011 లెక్కలతో పాటు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని వార్డుల విభజన చేసే అవకాశం ఉంది. ప్రతి వార్డుకు 40 నుండి 45 వేల మంది ప్రజలుండేలా వార్డుల విభజన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇందులో 10 శాతం ఎక్కువ తక్కువ ఉండే అవకాశం ఉంటుంది. నియోజకవర్గాలను ప్రాతిపదికగా తీసుకొని సహజ సరిహద్దులైన రోడ్లు.. నాలాలు.. రైల్వే ట్రాక్లు.. బ్రిడ్జిలను హద్దులుగా పరిగణించే అవకాశం ఉంది. అలా గ్రేటర్ పరిధిలో మొత్తంగా 300కు పైగా వార్డులు ఏర్పాటు కానున్నాయి.

- ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ వార్డుల సరిహద్దులు కూడా మారనున్నాయి. 2016లో వార్డుల పునర్విభజన మరియు రిజర్వేషన్ల మార్పు చేశారు. 2020 కార్పోరేషన్ ఎలక్షన్ సమయంలో కేవలం మేయర్ డిప్యూటీ మేయర్ల రిజర్వేషన్లు మాత్రం మార్పు చేశారు. ఇప్పుడు మరోసారి వార్డుల పునర్విభజన పనులను జీహెచ్‌ఎంసీ చేపట్టింది. ఈ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో పాటు ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించిన సిబ్బంది పూర్తిగా ఇదే పనుల్లో నిమగ్నమయ్యారు. అన్ని అనుకున్నట్లు జరిగితే కొద్ది రోజుల్లోనే వార్డుల పునర్విభజన నోటిఫికేషన్ జారీ కానుంది.

- ఒకసారి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉండే పౌరులు, పౌర సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు, రాజకీయ పార్టీలు, వ్యక్తుల నుండి అభిప్రాయాలు సేకరించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఈ అంశంపై చర్చించేందుకు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రత్యేకంగా నిర్వహించే అవకాశం కనిపిస్తుంది. అన్ని వర్గాల అభిప్రాయ సేకరణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వార్డుల హద్దులను ఫిక్స్ చేయనుంది. వీటితోపాటు సర్కిళ్ల సంఖ్యను 30 నుండి 60కి పెంచే అవకాశం ఉన్నట్లు బల్దియా వర్గాలు చెబుతున్నాయి. గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం ఆరు జోన్లు ఉండగా వాటి సంఖ్య పది నుంచి 12కు పెరిగే పరిస్థితులు ఉన్నాయి. అయితే వీటన్నింటిని ఎంఎల్‌ఏ నియోజకవర్గాలను ప్రాతిపదికగా తీసుకొని చేసే అవకాశం ఉన్నట్లు బల్దియా వర్గాలు చెబుతున్నాయి.

# 2026 ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ డ్రా విడుదల..

## అల్జీరియాతో అర్జెంటీనా ఫస్ట్ మ్యాచ్



వాషింగ్టన్: వచ్చే ఏడాది ఫిఫా ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ జరగనున్నది. దీని కోసం వాషింగ్టన్ డీసీలో తుది డ్రా చేశారు. ఆ కార్యక్రమంలో ట్రంప్ పాల్గొన్నారు. మొత్తం మూడు దేశాలు వచ్చే ఏడాది ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ నిర్వహించనున్నాయి. అమెరికా, కెనడా, మెక్సికో దేశాల్లో ఆ మ్యాచ్‌లు ఉంటాయి. మొత్తం 48 దేశాలు వరల్డ్‌కప్‌లో తలపడనున్నాయి. 2026 జూన్ 11వ తేదీన టోర్నీ ప్రారంభంకానున్నది. మొత్తం 104 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. గత చాంపియన్ అర్జెంటీనా తమ టైటిల్‌ను డిఫెండ్ చేసుకునేందుకు ట్రై చేయనున్నది. మేటి ప్లేయర్ లియోనల్ మెస్సీకి చెందిన అర్జెంటీనా తన తొలి మ్యాచ్‌లో అల్జీరియాతో తలపడనున్నది. కేప్ వర్డీ, కురకావో, జోర్డాన్, ఉజ్బకిస్తాన్ దేశాల్లో తమ గ్రూపు ప్రత్యర్థులు ఎవరో తెలుసుకున్నారు. నాలుగు సార్లు చాంపియన్‌షిప్ గెలిచిన జర్మనీతో కురకావో తన ఫస్ట్ మ్యాచ్‌లో పోటీపడనున్నది.

టోర్నమెంట్ ఓపెనింగ్ మ్యాచ్‌కు మెక్సికో వేదిక కానున్నది. మెక్సికో సిటీలో ఉన్న అజ్‌టెకా స్టేడియంలో ఫస్ట్ మ్యాచ్ ఆడనున్నారు. గ్రూపు ఏలో జూన్ 11వ తేదీన దక్షిణాఫ్రికాతో ఆ మ్యాచ్ ఉండనున్నది. ఇప్పటికే టోర్నీలో పాల్గొనే 42 జట్లు ఖరారు అయ్యాయి. ఇక ప్లేఆఫ్స్ లో ఉన్న ఆరు బెర్తుల కోసం 22 జట్లు పోటీపడనున్నాయి. వాటి ఫలితాలు మార్చి 31వ తేదీ వరకు తెలుస్తుంది. క్వార్టర్ ఫైనల్స్ నుంచి అన్ని మ్యాచ్‌లను అమెరికాలో నిర్వహించనున్నారు. జూలై 19వ తేదీన న్యూజెర్సీలోని ఈస్ట్ రూథర్‌ఫోర్డ్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనున్నది.

1966లో వరల్డ్‌కప్ టైటిల్ గెలిచిన ఇంగ్లండ్ ఈసారి తన ఫస్ట్ మ్యాచ్‌లో క్రొయేషియాతో ఆడనున్నది. గ్రూప్ ఎల్‌లో ఘనా, పనామా దేశాలు కూడా ఉన్నాయి. ఈసారి మొత్తం 12 గ్రూపుల్లో జట్లు పోటీపడనున్నాయి. ఒక్కొక్క గ్రూపులో నాలుగేసి జట్లు ఉంటాయి.



# జస్టిన్ గ్రీవ్స్ డబుల్ సెంచరీ..

## ఓటమి నుంచి తప్పించుకున్న వెస్టిండీస్

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్, వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టెస్టు డ్రా అయ్యింది. విండీస్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ జస్టిన్ గ్రీవ్స్(%జీబరఅఅ +తీఝజవం%) డబుల్ సెంచరీతో ఆకట్టుకున్నారు. క్రైస్ట్‌చర్చ్ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో 531 రన్స్ టార్గెట్‌తో విండీస్ బ్యాటింగ్ ప్రారంభించింది. ఓ దశలో 72 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇక తొలి టెస్టులో ఓటమి తప్పదు అనుకున్న సమయంలో.. షాయ్ హోప్, జస్టిన్ గ్రీవ్స్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ ఇద్దరూ అయిదో వికెట్‌కు 196 రన్స్ జోడించారు. ఆ తర్వాత హోప్ 140 రన్స్ చేసి ఔటయ్యాడు. ఇక విండీస్ ఓడిపోవడం మళ్లీ ఖాయం అనుకున్న సమయంలో.. గ్రీవ్స్‌కు రోచ్ అండగా నిలిచారు. ఆ ఇద్దరూ ఏడో వికెట్‌కు అజేయంగా 180 రన్స్ జోడించారు. చివరి రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 457 రన్స్ చేసింది.

జస్టిన్ గ్రీవ్స్ అసాధారణ రీతిలో బ్యాటింగ్ చేశాడు. 388 బంతుల్లో గ్రీవ్స్ 202 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 19 ఫోర్లు ఉన్నాయి. టెస్టులోని నాలుగవ ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ చేసిన 4వ విండీస్ బ్యాటర్‌గా గ్రీవ్స్ రికార్డు క్రియేట్‌చేశాడు. ఇక కీమర్ రోచ్ కూడా క్రీజ్‌కు అతుక్కుపోయాడు. 233 బంతుల్లో అతను 58 రన్స్ చేశాడు. దాంట్లో 8 ఫోర్లు ఉన్నాయి.




# ఎట్టకేలకు శాంతి బహుమతి గెలుచుకున్న డోనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్ డీసీ: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు శాంతి బహుమతి గెలుచుకున్నారు. అయితే ఓస్లోలోని నోబెల్ కమిటీ ఆ అవార్డును ఇవ్వలేదు.

కానీ అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య ఫిఫా ట్రంప్‌కు గౌరవ పీస్ ప్రైజ్‌ను అందజేసింది. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ట్రై చేసినా ఆయనకు ఆ అవార్డు దక్కలేదు. కానీ కన్సోలేషన్ రీతిలో ట్రంప్‌కు ఫిఫా తన తొలి పీస్ ప్రైజ్‌ను అందజేసింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న కొన్ని సంక్షోభాలను పరిష్కరించడంలో ట్రంప్ సక్సెస్ అయ్యారని, దాని కోసమే ఆయనకు అవార్డు అందజేస్తున్నట్లు ఫిఫా తెలిపింది. వాషింగ్టన్‌లోని కెన్నడీ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వచ్చే ఏడాది జరిగే ఫుట్‌బాల్ వరల్డ్‌కప్ టోర్నీని అమెరికాతో పాటు కెనడా, మెక్సికో దేశాలు హోస్ట్ చేయనున్నాయి. వరల్డ్ కప్ డ్రా తీస్తున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో ట్రంప్‌కు స్పెషల్ ప్రైజ్ అందజేసింది.

ఆ కార్యక్రమంలో కెనడా ప్రధాని మార్క్ కార్నే, మెక్సికో ప్రధాని క్లాడియా షీన్‌బామ్ పాల్గొన్నారు. ఫిఫా అధ్యక్షుడు గియన్ని ఇన్‌ఫాంటినో కూడా కార్యక్రమంలో ఉన్నారు. ఫిఫా పీస్ ప్రైజ్‌ను ఇవ్వనున్నట్లు గత నెలలోనే ఫిఫా ఓ ప్రకటన చేసింది. అవార్డు కార్యక్రమంలో ట్రంప్‌కు ఓ మెడల్ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, ఐక్యతను ప్రమోట్ చేసిన ట్రంప్‌కు శాంతి బహుమతి ఇస్తున్నట్లు ఫిఫా అధ్యక్షుడు గియాన్ని తెలిపారు.

# లివింగ్‌స్టోన్ బీభత్సం

ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో అబుదాబి నైట్ రైడర్స్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆ జట్టు 20 ఓవర్లలో 233 పరుగుల భారీ స్కోరు చేసింది. లియామ్ లివింగ్‌స్టోన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును నడిపించాడు. 38 బంతుల్లో 8 సిక్సర్లు, 2 ఫోర్లు సహా 82 పరుగులు చేశాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ కూడా 27 బంతుల్లో 45 పరుగులు చేశాడు. దీనికి ప్రతిస్పందనగా, 2026 %ఖూా% సీజన్ కోసం %=జదీ% అట్టిపెట్టుకున్న టిమ్ డేవిడ్ 24 బంతుల్లో 60 పరుగులు చేసి బలమైన పోరాటం చేశాడు. అయితే, అతని ఇన్నింగ్స్ ఫలించలేదు, ఎందుకంటే జట్టు 20 ఓవర్లలో 194 పరుగులు మాత్రమే చేసి, 9 వికెట్లు కోల్పోయి, చివరికి 39 పరుగుల తేడాతో ఓడిపోయింది.అబుదాబి నైట్ రైడర్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 233 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఆ జట్టు ప్రారంభం నుంచే జోరు ప్రదర్శించి 20 ఓవర్లలో పరుగులు సాధించడం కొనసాగించింది. లియామ్ లివింగ్‌స్టోన్ అత్యంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు, కేవలం 38 బంతుల్లో రెండు ఫోర్లు, ఎనిమిది భారీ సిక్సర్లతో అజేయంగా 82 పరుగులు చేశాడు. అతను మైదానంలోకి వచ్చిన క్షణం నుంచి బౌలర్లపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. పరుగుల వర్షం కురిపించాడు. అతనికి షర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ చక్కని మద్దతు ఇచ్చాడు. అతను 27 బంతుల్లో 45 పరుగులు

పరుగులు చేసి త్వరిత ఆరంభాన్ని అందించాడు. అలీషాన్ షరాఫు

చేశాడు.

అగ్రస్థానంలో ఉన్న అలెక్స్ హేల్స్ 19 బంతుల్లో 32

కూడా 23 బంతుల్లో 34 పరుగులు జోడించాడు. మైఖేల్ పెప్పర్ కేవలం 15 పరుగులు చేసి నిష్క్రమించాడు.చివరి ఓవర్లలో, ఆండ్రీ రస్సెల్ కేవలం నాలుగు బంతుల్లో అజేయంగా 11 పరుగులు జోడించి

స్కోరును మరింత పెంచాడు. మొత్తంమీద, జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 233 పరుగులు చేసింది. ఇది బలమైన స్కోరుగా అనిపించింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో ఆదిల్ రషీద్ ఎంపికయ్యాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి, 31 పరుగులు ఇచ్చి, రెండు వికెట్లు తీసుకున్నాడు. నేత్రావల్కర్, ప్రిటోరియస్ ఒక్కొక్కరు ఒక్కో వికెట్ పడగొట్టారు. కానీ మిగిలిన బౌలర్లు తీవ్రంగా ఓడిపోయారు. 234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో షార్జా వారియర్స్ జట్టు పేలవమైన ఆరంభాన్ని అందించింది. వరుసగా వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడ్డారు. చివరికి, 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులకే ఆలౌట్ అయింది. 39 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయారు. ఓపెనర్ జాన్సన్ చార్లెస్ కేవలం 10 పరుగులు మాత్రమే చేయగలి గారు. టామ్ కోహ్లర్-కాడ్మోర్ 18 బంతుల్లో 14 పరుగులకు అవుట్ అయ్యారు. ఆ తర్వాత టామ్ అబెల్ కేవలం 6 పరుగులకే ఔటయ్యాడు. టిమ్ డేవిడ్ జట్టు తరపున అత్యంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 24 బంతుల్లో 7 భారీ సిక్సర్లు, 2 ఫోర్లతో సహా 60 పరుగులు చేశాడు. అతని విధ్వంసక బ్యాటింగ్ కొంతకాలం పాటు జట్టు తిరిగి పుంజుకుంటుందనే భావనను కలిగించింది. మిడిల్ ఆర్డర్‌లో డ్వైన్ ప్రిటోరియస్ కూడా బాగా ఆడాడు. 20 బంతుల్లో 39 పరుగులు చేశాడు. దిగువన, ఆదిల్ రషీద్ 11 బంతుల్లో 25 పరుగులు జోడించడం ద్వారా స్కోరును కొంత గౌరవప్రదంగా మార్చడానికి ప్రయత్నించాడు. అయితే, ఇతర బ్యాట్స్‌మెన్ అంచనాలను అందుకోలేకపోయారు. సికందర్ రజా 8 పరుగులకు, దినేష్ కార్తీక్ 5 పరుగులకు, రయీస్ అహ్మద్ కేవలం 1 పరుగుకు ఔటయ్యారు. కెప్టెన్ టిమ్ సౌథీ చివరికి 5 బంతుల్లో 10 పరుగులు చేశాడు. మొత్తంమీద, షార్జా వారియర్స్ బ్యాటింగ్ తడబడింది.

